రంగపతి

(శివ పేజీ తరువాయి)

తలకాయలు వంచారు "మీకు ఆటలు రావా?" అన్నాడు మురారి అందరూ తలకాయలు ఎగారు "నేను నాటకం వేస్తాను మీరు చూస్తారా?" అన్నాడు మురారి వాళ్ళు మాట్లాడలేదు "మీరు నాటకము వేయండి నేను చూస్తాను" అన్నాడు మురారి అప్పటికి వాళ్ళు కొంచెము కదిలినట్లయింది. మురారి వీళ్ళందరూ ఒకడు భీముడు, ఒకడు అర్జునుడు, యుధిష్ఠరుడు నకులుడు, సహదేవుడుగా కనుపించారు. "మీరందరూ "కురుక్షేత్రం"అడితేవో బాగుంటుంది" అన్నాడు మురారి. "అయితే కౌరవులు ఎవరు?" అన్నాడందరులో ఒకడు. "మీరు కానివాళ్ళంతా కౌరవులే" అన్నాడు మురారి "అయితే మీరెవరు?"అన్నాడు మరొకడు. "నేను మీకు కావాలంటే వేషాలు వేసిపెడతాను. రాగాలు పాడి చూపిస్తాను, మీపార్టను మరచిపోయినపుడు జ్ఞాపకము చేస్తాను. సరేనా" అన్నాడు మురారి మేము రేపటినుంచే ప్రారంభిస్తాము సరేనా ?" అన్నారు వాళ్లు.

మేదినీపురంలో "కురుక్షేత్రం" నాటకము వేయబోతున్నారు.

* * *

సుభద్రమ్మ కళాధరుని వెంటపెట్టుకుని పుట్టింటికి వచ్చింది. అక్కడ ఆమె వున్నంతసేపూ అందరిదృష్టీ "సోమేశ్వరుడు డోలు వేర్చుకుంటున్నాడు" అన్న విషయము మీదే కేంద్రీకృతమైంది. సూర్యకాంతమ్మ సుభద్రమ్మా ఇద్దరూ కూర్చుని మురారిని తేగతిట్టిపోశారు రంగపతి ఆ సంభాషణను వినిపించుకోలచుకోనే లేదు. "ఎట్లాగో అట్లా అవనియ్" అని మాటవినకుండ తనపనిలో తాను మునిగిపోయాడు. సోమేశ్వరుడు డోలు వేర్చుకుంటున్నాడనేటప్పటికి మహాదేవమ్మకు కళాధరున్ని కూడా అంటుకో బుద్ధిపుట్టి లేదు. ఆమె చిల్లి పెంకుతొక్కిన స్నానంచేస్తుంది. అలాంటిది తన మనుమడు మంగలికొంపలకి పోయి డోలు వేర్చుకుని వస్తున్నాడు. అల్లుడికొంపను మంగలి కొంపను చేస్తాడని ఎవరనుకున్నారు! ఆమె గట్టిగా పెదవికొరుక్కొని అన్నది "వాడు సోమేశ్వరుడు నాకాటబడనీయ్ ఎంచేస్తానోచూడు" వెంటనే ఆ ప్రసంగమునుంచి లేచిపోయింది.

"మరీ బావకు ఇలాంటి బుద్ధులుపుడుతున్నాయేమే రామ రాను" అన్నది సూర్యకాంతమ్మ.

"ఇంకా బావ? సిగ్గులేకపోతే సరి" అన్నది సుభద్రమ్మ

"ఆ గుంటడికే బాగా చెప్పలేక పోయావ్ "

"వాడు సామాట వింటాడలే!నివ్వా ఆ పాపిష్ఠివాడూరుకుంటాడా?"

"ఇంటిక్కూడా డోలుతెచ్చి వాయిస్తున్నాడాగా"

"ఇంకా డోలుదాకా రాలేదట! ఏదో కొయ్యదిట దంతెనట! దాని మీద కొడుతున్నాడు"

"అయితేయిక కళాధరుడికి ఏమి నేర్పుతాడో?"

"కళాధరుడికి సన్నాయి నేర్పుతాడు తానుతానా తినికొంటాడు. ఇకపూళ్ళో వాళ్ళ పెళ్ళిళ్ళకు వేరే వాద్యగాళ్ళు అక్కరలేదు, ఇంటోవాళ్ళే సరిపోతారు

"బాగా బాగానేవుంటుంది మీ ఆయనకి చప్పిదవడలుగా బాగాఊత్తఉబ్బుతాయ్".

"ఏమో ముదనష్టపోడు. ప్రాణం తీస్తున్నాడే సూరీ"

సూర్యకాంతమ్మ అరిందా లాగా అన్నది. "ఏమోనమ్మా నీవుగాఇట్ట ఆ కాపురం చేస్తున్నావ్ కాని నేనైతే మొదటి రోజునే నోరుతెరచి చచ్చేదాన్ని".

"మీఆయన వీడే కనిపించటం లేదు" అన్నది సుభద్రమ్మ.

ఆయనకి ఒంటో బాగోటము లేదు నాలుగు రోజులనుంచీ జ్వరం, ఇక్కడ ఉండబుద్ధిపుట్టడము లేదట! ఎక్కడికైనా పోదాం అంటున్నారు"

"ఏం ఎందుకు?"

"ఎతకాలమని నాన్న సంపాయించి పెడతాడు? ముసలితనంలో కాస్త విశ్రాంతికూడా లేకుండా".

మరి ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా చేసేదేముంది?

చేసేదేమీలేదు తగనిబద్ధకం 8 గంటల పొద్దెక్కిందాకా లెగవరు మాట మాట్లాడితే వేదాంతం మొన్నఅటువైపువాళ్ళు రులే ఆ పాలకో కూర్చొని ఇద్దరూ కాసేపు ఏదో వేదాంత బోధ జరుపుకున్నారు అయితే మీ ఆయన కూడా అలవాటుందా?

అన్నీవున్నై మీ ఆయన కనపడేటట్టు చెస్తాడు తాయన కనపడకుండా చేస్తాడు అంతేకదా" ముంచి అల్లుళ్ళనే సంపాయించాడు రంగపతి

రంగపతి యి టినుంచి బయలుదేరింది సుభద్రమ్మ గతలోని జ్ఞాపకాలను, రానున్న జాడలను అలోచించుకొంటూ నడుస్తుంది దారిలో చాలామంది ఎరిగిన వాళ్ళు కనిపించారు అందరూ సోమేశ్వరుడి డోలు సంగతి వెచ్చరించినవాళ్ళే ఎకామె అన్నది "మమ్మా సుభద్రమ్మా మీ ఆయనకి డోలు నేర్పిస్తున్నాడటగా" ఇంకొక ఆమె "మీ ఆయన కూడా డోలు నేర్చుకోలేదు మీ వారి వాళ్ళులా ప్రతుకు జారమ్మా"

సుభద్రమ్మ కిదంతా అర్థంలో ఇంటి వచ్చినది మురారిలేడు సోమేశ్వరుడు దంతెన తీసుకు తనకు తాను మనిచిన్నపుడు, కిట్టు నెల్లలు కొడుతున్నాడు ఆదెబ్బలు సుభద్రమ్మగారి చలిపోయింది వచ్చి రాదు లోపలే "ఆ దంతెన కాసేపు అవతల పారేయరాదూ కొడకా" అంటే సోమేశ్వరుడు మారుపలికి "వెళ్ళాడు వస్తాడు" నాన్న తాను చెప్పేవరకు వాయించ మన్నాడు ఇప్పుడిప్పుడే పొయ్యిలోకి తోస్తున్నాడు సుభద్ర ఇదంతా చూస్తూనేఉంది పొయ్యిలో మురారి చేతులు కాలుతున్నట్లు వుంది సుభద్రమ్మ గబగబావచ్చి" చేతులు కూడా తగలబెట్టుకోట దేనికి? కొంపతగలబెట్టేదికాక" అంటూ లాగి అవతలకు నెట్టింది

మురారి డాన్స్‌చేస్తూ పాటపాడుతున్నాడు.

ఎంత చక్కని పిల్లవే నా
సొంతదంతెన వైతివే
నీమదంతెనా; నేనూదంతెనా;
దిమికిటతోం తలాంగు తధిగిణతోం
తజ్జణు టకిట తక్కిటతోం ధిమికిట తో.

కాలేద తెనా! కాలనివేనూ
అదిగో! దంతెనా.
అందంతో భగభగ వెలిగే
అందమైన నా పెళ్లామా !
నీవే మొగుడివే-నేనే అలివే
నిను చూసి నా కెందుకో
నిలువెల్లా నిగ్గే

అంటూ సుభద్రమ్మ మీద మీదకు పడుతున్నాడు ఆమె వదిలి చుకుంటుంది తప్పుకుంటుంది మురారి సుభద్రమ్మ చుట్టూ డాన్స్‌చేస్తున్నాడు, దీన్ని చూసి తతిమ్మా కాగుతోతులు కూడా సుభద్రమ్మచుటూ మూగి "కాలేద తెనా కాలనివేవు" అనీ మురారి పాటను అందుకుకున్నారు సుభద్రమ్మకు ముద్దులు టలు పోస్తున్నయ్; "అయ్యో ఎలా వాళ్ళకు తప్పించుకోవటం-?" ముసారి "ఓరీ పన్నాసులార! నాపాటు మీరెందుకు పాడుతున్నారా? నా పెళ్ళాం మీదకు మీరెందుకు వస్తారా?!" అంటూ వాళ్ళమీద కలబడ్డాడు వాళ్ళు ఒకళ్ళు నొకళ్ళు నెట్టుకొంటున్నారు కందామీద పడుతున్నారు. కళాధరుడు అ ద ను చూచి "అమ్మా! పరుగెత్తుకొనిరావే" అంటూ చేయిపట్టుకొని లాగాడు అమె బయట పడ్డది.

అది సంధ్యా సమయం సూర్యుడు కూడా ఎర్రని అవాన్ని సేవించి పడమటి కొండల చాటుగా అందకారంలో మునిగిపోయాడు సుభద్రమ్మ నెమ్మదిగా కంటెగేటు తీసి బయటకు అడుగు పెట్టింది ఆమెవెంట కళాధరుడున్నాడు భవానీ సోమేశ్వరులు కూడా "అమ్మా అమ్మా" అంటూ తల్లి వెంటపడ్డారు. ఆ రోజు రాత్రి అక్కడ పడుకోవడానికి అందరికీ భయంగానే ఉంది. సుభద్రమ్మ పిల్లల్ని తీసికొని, తండ్రిగారింటికి వెళ్ళింది. ఇక్కడ మురారి, త్రాగుతోతులూ అర్ధరాత్రిదాకా డాన్స్‌చేసి, చేసి పొయ్యిముందే కుప్పలా కూలిపోయారు

తూర్పున సూర్యోదయం అయింది అప్పుడప్పుడే కళ్ళనుబ్బుకుంటూ లేచి చూచిన మురారికి తనపొయ్యిబూదిలో మంచి సూర్యోదయమైనట్లు కనిపించింది. బడలిక దిగజారి జారనని చీకటి నుండి ఉదయించిన సూర్యబింబాన్ని చూచి ఆ రోజు చెరువులో పద్మాలు కూడా వికసించలేదు మురారి మోము మీద ఏమి ఆలోచన వికసించిందో చెప్పలేము గాని అతడు సరాసరి భుజంగం దగ్గరకువెళ్ళి నేమవర్చేదాక ఇబ్బందు చూస్తుండమని చెప్పి ఊళ్ళోకి వచ్చాడు పోతరాజు దొడ్డి లోపలి వరకు అతడుపోలేదు బయటవీధిలో నిలుచుండే "సోమేశ్వరా భవానీ" అంటూ పొలికేకలు వేశాడు "ఇంకా ముఖం కడుక్కోలేదు నాన్నా" అని పాళ్లు లోపలుండుంచే సమాధానం చెప్పారు. "ముఖం కడుక్కోపోతే పోనీ చప్పునరాండి"అంటూ మళ్ళీ కేకవేశాడు వాళ్ళలోనే వచ్చారు వాళ్ళను చేరుగా రైలుస్టేషను దగ్గరకు తీసుకు వెళ్ళి. మొఖం కడిగించి. ఇడ్లీ, కాఫీ యిప్పించాడు ఇంతలో రైలుబండివెళ్ళే బ్యూసిలు వచ్చింది. ముగ్గురూ బండి లో కూర్చున్నారు మురారి వాళ్ళను తీసుకొని ఎక్కడకు వెళుతున్నాడో ఏమో ఎవరికీ తెలియదు. రంగపతి మాత్రం నీళ్ళ కావడితెస్తూ సులోవిద్ధ మంచి వాళ్ళు రైలుబండిలో ఎక్కి వెళుతుండం చూచి "వాళ్ళు ఎక్కడికో వెళుతున్నారు" ఇంటో అని చెప్పాడు సుభద్రమ్మకు ఏమి తోచలేదు, ఆరోజు ఆమె భోజనం కూడా చేయలేదు.

* * *

కళాధరుని కంఠం వయసుతో పాటు సాగుతూ తియని అమృత రసధారలను జడిజడిగా వర్షించుచుతూ, శ్రోతలకర్ణ కుహరాల్లోఅమందానందాన్ని సంతరించి పెడుతూంది అతనికంఠంనుండి వెలువడిన ధ్వనిఒక పరవశగీతికలాగా పిల్లతెమ్మెర ప్రవుల్ల కోమలకుసుమాలను పరిఒకచోట రాసిపోసినట్లు, శ్రోతల హృదయాలను మూటగట్టుకొని ఏదోబంధన రహితమైన ఛాయాలోకానికి మోసుకువెళుతూంది. ఆపాటకు లేత హృదయాలు త్రుళ్లిపడుతున్నాయ్. ప్రౌఢహృదయాలు తేలిపోతున్నాయ్. అంబరచుంబితమైన నిల శిఖరాల్లో విహరించే పక్షులు కళాధరుని పాటవిన్నప్పుడు "అగుమాగు" మని రెక్కల్లార్చి ఒక్కక్షణం గాలిలో నిల్చిపోతుంటవి. జీవితధమనుల్లో విద్యుత్తు ప్రవహించినట్లు కళాధరుని పాట విన్నప్పుడు పరిసరప్రాంతం ఒక్క వెలుగు వెలిగి ఆగిపోయినట్లు ఆగిపోతుంది అప్పుడు పరిసరాలు అంధకారంలో మునిగిపోతవి ఏదో చంద్రికాలోకమే సప్తస్వరాలతో అతని కంఠంలో కలగానమై కలరవం చెస్తుందేమో? కళాధరుడు బాలగంధర్వుడే నాడు పిల్లలు వేసే కృష్ణలీలల్లో కృష్ణుడైనాడు ఉగనారసింహ కంఠవిపుళ కంఠీరవాట్టహాసాలలో భక్తి విస్రమతతో వంగిన ప్రహ్లాదుడైనాడు హరిశ్చంద్రుని అరణ్యదుఃఖంలో లోహితాస్యుడైనాడు. వెళ్ళినవాటకంనుండి వెళ్ళినట్లు వ్యర్థాగా కళాధరుడెన్నడూ రాలేదు కళాధరునకు వెండికప్పులు, బంగారు పతకాలు ఇచ్చికూడా తోతలు తనిని తెచ్చేవాళ్లు కాదు పాట అయిపోయి రంగస్థలం నుండి బయటకు వచ్చితర్వాత వడగండ్లవాన వెలిసినప్పుడు మూగేపిల్లల వలె ప్రేక్షకులతనిచుట్టూ మూగేవాళ్లు అతనిచుట్టూ ఇలా ఎందరు ఎందుకు మూగుతున్నారో అతనికి అర్థమయ్యేదే కాదు తనేం గొప్పవనినేళాడు? నోరు చించుకొని ఆ మనిషి అంతసేపటి నుంచీ అరుస్తున్నాడు. అతని దగ్గిరకెవ్వరూ పోరేం? ఎవ్వరూ ఎత్తులోలేని బరువును ఎత్తుకున్నాడు. ఆ కూలీ అతని దగ్గిరకు పోరే ? తనేం మహాత్తర కార్యం చేశాడని తన చుట్టూ మూగారు? వాళ్ళ కంఠలోలేని ఏస్వాగతమరంద బిందువు తనకంఠలో నివదిస్తుంది సుఖదుఃఖాలు ప్రవహించాన్ని సర్వాన్ని మరపించి మత్తు చేలో ఎస్వరనిపాడాడు వాళ్ళ హృదయాలను కొల్లగొడుతుంది! కోయిలపాడిపాడి తన పిల్లలతలు క్రింద వేచి యున్నారన్న సంగతికూడా పట్టించుకోక అమాయికంగా ఎగిరిగిక్కోకొమ్మ మీద కూర్చుంటుంది శ్రోతలు నిరాశతో ఉడిపోతారు కళాధరుడుకూడా అంతే తనని పాటవిని అతన్ని ప్రశంసిస్తూ వెంబడిబడి వచ్చే వాళ్ళకు అతడేమి సమాధానం చెప్పడు వాళ్ళ పొగడలకు కళాధరుడు కొంచెం ఉప్పొంగిపాటాలు వాళ్ళు తృప్తపడతారు కాని కళాధరుడు వాటకేమి పులకించడు. వాళ్ళు నిరాశతో వెళ్ళిపోతారు.

శరభుడిప్పుడు కమ్యూనిస్టు సాహిత్యం చదువుతున్నాడు గాలిపటాలు ఎగరవేయడంలేదు కళాధరుడు వెండి కప్పులు బయించుకువచ్చి అమ్మమ్మ పూజామందిరం అలంకరించుతూ ఉంటే ఊళ్ళోనూ ఇంట్లోనూ అందరూ వాడి పాటను మెచ్చుకు వేవాళ్ళే తన గాలి పటం సంగతి ఎవరూ పట్టించుకోవడం లేదు అది ఎంత ఎత్తు ఎగిరినా ఒక్కరూ వచ్చి 'నీ పటం ఇంతెత్తు ఎగిరింది చాలా బాగా ఎగరవేశావు' అనడం లేదు, ఇది వరకు తోటిపిల్లలు తన గాలిపటాన్ని మెచ్చుకువేవాళ్ళు. కాని వాళ్ళందరూ ఇప్పుడు హైస్కూల్లో చదువుతున్నారు. 'కానూ తనగాలిపటంఆలోకంలో ఒంటరిగా మిగిలిపోయే హా'- శంకుడు ఆలోచనలో పడ్డాడు ఇది చిన్న పిల్లలు చేసేపని కాలోలు చిన్న వాళ్ళ పని కాకెందుకుచేయాలి? కాను పెద్దవాడవుతున్నాడు. పెద్దవాళ్ళు పత్రికలు చదువుతున్నారు. ఉపన్యాసాలిస్తున్నారు ఇంకా ఎన్నో పనులు చేస్తున్నారు. కళాధరుడు పాటమాత్రం పెద్దవాళ్ళు చేసేపనో చిన్న వాళ్ళు చేసేపనో అతనికి బోధపడలేదు, కానివాణ్ణి చిన్నలూ పెద్దలూ అందరూ మెచ్చుకుంటున్నారు, శంకు దలగానే కమ్యూనిస్టు పత్రికలు చదువుతూ పోతున్నాడు. అలా చదువుతూ ఉండగా వాడికి తన తండ్రి వేదాంతం తల్లికలలు కనడం, ఒకి అబద్ధంగా గోచరించినై కళాధరుడి పాట ఒక మాయగాను భగీరథమూర్తి చదువు దోపిడిగాను భాసించింది. వీళ్లందరూ తనకూ, తన జాతికి శత్రువులని నిర్ణయించుకున్నాడు. ప్రొద్దస్తమానం కల్వంమారుతూ నీళ్ల శావిడితెస్తూ కుటుంబాన్ని కిమ్మనకుండా పోషిస్తూన్న తాత రంగపతి ఒక్కడే ఈ దొడ్డిలో అతనికి మిత్రుడు.

"తాతా, నీవు రష్యా దేశం వెళితే నిన్నొక వ్యవసాయ కేంద్రానికి మేనేజరుగా వేస్తారే" అనేవాడు.

"రష్యా దేశ మేమిటిరోయ్" అనేవాడుతాత శంకుడు ఇంట్లో పిలువల్ని బయట పిలువల్ని తారుమారు చేస్తున్నాడు. "అమ్మమ్మ అన్ని గంటల జవం దేనికిచేస్తుంది?"అనడం మొదలెట్టాడు తన దొడ్డిలో ఎత్తుగా కనిపిస్తున్న భగీరథమూర్తి మేడవాడికి నిజంగా కష్ట జీవుల చెమటమీద కట్టిన నిర్దాక్షిణ్యపు మేడగా కనిపించిందిఅంత ఎత్తయిన మేడలోకూడా ఇప్పుడు భగీరథమూర్తి నిశ్చలంగాలేదు ఏదో పామువచ్చి కరుస్తుందని వెనుకటి రాజులు సముద్రంలో ఒంటి స్తంభం మేడ గట్టుకొని కూర్చునే వాళ్ళట. అయినా ఆ పాము నిమ్మళాయలో నుంచో కుంకుం బరిణలోనుంచో వచ్చి కాటు వేసి పోయేదట. భగీరథమూర్తి ఊళ్ళోశత్రువుల్ని బయట శత్రువుల్ని ఏకకాలంలో సృష్టించుకున్నాడు. ఒకి చేపలూ, పీతలే ఉండి మొసళ్ల సంచారం ఏమీ లేదన్న నదిలో దిగిన ఆంబోతెద్దు ఎంతస్వేచ్ఛగా ఈదులాడుతుందో అంత స్వేచ్ఛతోను, నిరపరాస్యులనే చేపల్తోనిండి అతురాస్యులనే మొసళ్ళూలేని గ్రామంలో భగీరథమూర్తి విహరిస్తున్నాడు ఊళ్ళో ఉన్న ఆస్తిమంతులకు అతనేమీ భయపడటం లేదు. వాళ్ళు ఎరటోపిని చూస్తే గజగజలాడేరకం. మునసబు పగబట్టినా అది వ్యక్తిగతమైందేకాని సామూహికం కాలేదు. వ్యక్తిగతమునసబుతనేమీచేయలేడు, పోతే భగీరథమూర్తి కొంచెం కొంచెంగా లోలోన భయపడుతున్నది మురారివలన. అతడు ప్లాను ప్రకారం ఏమీచేయలేడు వెర్రివాడు అని తెలుసు కాని ఒక్కొక్కప్పుడు ప్లానులేకుండానే కొన్ని పనులు జరుగుతూ ఉటాయి వరద ఉప్పొంగుతుంది. కొన్ని ఊళ్ళను తుడుచి పెట్టుకు పోతుంది దీంట్లో ప్లానేముంది? ఆ....ఒక్కటే మురారిఇప్పుడు చేస్తున్న పనులు ఊరికి నష్టం వచ్చే రాల నుండి కావలసినంత కాలవిసిగిండి కూడా తోచని పనులు మురారి, తనకు తెలియకుండానే తోపించబడ్తున్నాడుపాటిని. సుభద్రమ్మను ఈ విషయాలు అడగటానికే పిలిపించాడు, మూర్తి అన్నాడు,

"అమ్మాయీ; మీయింటికి ఎవరెవరు వస్తుంటారు"

"కురుక్షేత్రం నాటకం వేసేవాళ్ళు వస్తుంటారు అన్నయ్యా; దాంట్లో భీముడు, ధర్మరాజు అర్జునుడు వేసే వాళ్ళంతా వస్తున్నారు"

"చిన్న మునసబు రాలేదుగాని అతని బావమరది బాపయ్య చాలాసార్లు వచ్చాడు"

"రాత్రిళ్ళు కూడా ఉంటారా"

"ఆ! చాలా ప్రొద్దు పోయిందాకా ఉంటారు

"త్రాగుతారా"

"ఇటివలే అదీ మొదలైంది "

"పెద్ద రైతులుకూడా వస్తున్నారా"

"ఈ నాటకం మొదలెట్టిన తరువాత అందరూ వస్తున్నారు "

"అక్కడ వాళ్ళేం చేస్తుంటారు"

"చీట్లపేక ఆడతాడు చదరంగం ఆడతారు, గొర్రె పొట్టేళ్ళు పడతారు పద్యాలు పాడతారు ముందు ముందు కుస్తీలు కూడా పడతారట. అన్నీపాపాలకు అది ఆటపట్టయింది అనుకో అన్నయ్యా" అన్నది చివరకు

భగీరథమూర్తి ఊరి అటూ తలఊపాడు మురారి. సుభద్రమ్మకేతాను ఇవ్వడం తనకు కూడా మొగుడైనట్టు కనిపిస్తున్నాడు. ఆయనకు ఎవరేమి చెప్పగలరు. అసలతడు ఏమి చెయబోతున్నాడనీ ఇది చేయవద్దని చెబుతారు? లోగడ సుభద్రమ్మతో అన్నాడు మురారిని గురించి, "అలాంటిభర్తతో వ్యవహరించడానికి మాకు, సరదాగానే ఉంటుంది గాని నేను మాత్రం చాలా బాధపడ్డాను అమ్మాయీ" అని నీకుఇప్పుడు మురారి తనకుమాత్రం సరదా ఎలా అయినాడు మురారి. భగీరథమూర్తి వెలిగించివదిలి పెట్టిన తోటాలాగా ఉన్నాడు. ఇదంతా ఎముడుదిదానికి? ప్రక్కవాళ్ళ ఇంటి మీదపడవచ్చు తన చొక్కా జేబులోనే దూరవచ్చు దైవం ఈ చోటాను మేదినీపురంలో కాళ్ళి విసరి వేసింది

నెలరోజులు చెల్లుగా మురారి, ఈవేళ మేదినీపురం స్టేషనులో దిగాడు. అతని ప్రక్క సోమేశ్వరుడున్నాడు. భవానీ లేదు. రైలుకట్టదాటి సులోబీ దగ్గర ఊరిమలువు దిరిగి పోతరాజుదొడ్డి మొగదలవరకు వచ్చి సోమేశ్వరుణ్ణి అక్కడ వదలిపెట్టి తాను సరాసరి అవతలొడ్డుకు ఇంటికి పొయ్యాడు. సోమేశ్వరుడు కొత్తదుస్తులతో ఉన్నాడు. కాళ్ళకు బూట్లు. మేజోళ్ళూఉన్నై. మెడమీద మఫ్లరు ఉంది. సెంటువాసన గుబాళించుతుంది బెజవాడ నుండి వెలరోజులకే సోమేశ్వరుడు కొంచెం మారివచ్చాడు వాణ్ణి అందరూ ఎగాదిగా చూచుతూపాడు "అమ్మ వీడి అమ్మ వీడి" అంటూ వటగదీ, దొడ్డి తిరిగిచూచాడు. 'ఉందిలేరా ఎప్పుడొచ్చావు మీ అక్కయ్య వీడి' అన్నది సూర్యకాంతమ్మ "పిన్నీ మాఅక్కయ్యకు నాన్న పెళ్ళిచేసాడే" అన్నాడు సోమేశ్వరుడు. నందనం మేడ మీదకు వరుగెత్తుకుంటూపోయి" "పెద్దీ! పెద్దనాన్న భవానీ అక్కయ్యకు పెళ్ళిచేసి వచ్చాడంటే" అన్నది సుభద్రమ్మ అప్పుడు భగీరథమూర్తితో ఇంకా మాట్లాడుతూనే ఉంది ఈమాట విగానే సుభద్రమ్మ మొదట నిర్ఘాంతపోయింది.తరువాత నెమ్మదిగా వేదాలు ఎత్తి అన్నది. "అనుకున్నంత పనిచేశాడు చూశావా అన్నయ్యా, పెళ్ళి ఎంతసులభంగా చేసివేశాడో" భగీరథమూర్తికి నవ్వువచ్చింది, ఆశ్చర్యమూ కలిగింది.

సుభద్రమ్మ మళ్ళీ అన్నది "చిన్న పిల్లలుకూడా బొమ్మలకు పెళ్ళిళ్ళు ఆలోచించేస్తారు. ఆయనకు అదే మిఖర్మమో బొమ్మలకు మనుషులకూ మధ్యనున్న తేడాకూడ తెలియకుండా పోయింది" భగీరథమూర్తి అన్నాడు

"అమ్మాయీ! ఇటువంటి మనుషులు ఈదేశంలోనే ఉన్నారు. ప్రపంచంలో తుంగమొద్దులు విసిరివేస్తే అదిఎక్కడికో కొట్టుకుంటూ పోతుంది. మీ ఆయన మనుషుల్ని కూడా తుంగమొద్దుల్లాగా విసరివేయగలడు".

సుభద్రమ్మకు ఇప్పుడు ఈమాటలన్నీ వినే ఓపికలేదు. సోమేశ్వరుణ్ణి ముందు చూడాలి. "వస్తాను అన్నయ్యా!!" అని క్రిందకు దిగింది

సోమేశ్వరుణ్ణి అక్కడ జనం ఎప్పుడో చుట్టుముట్టారు. వాడికి సమాధానాలు చెప్పలేక ఏడుపువస్తూఉంది. బెజవాడ కనకదుర్గగుళ్లో భవానీపెళ్ళి జరిగిందనీ, పెళ్ళికొడుకు కారు డ్రైవరనీ, నల్లగా ఉంటాడనీ. కులస్థుడేనని మొదలైన అంశాలు సోమేశ్వరుడివల్ల స్పష్టంగా తెలిసినై.. కాని ఆస్తి వివరాలూ కుటుంబం మంచి చెడులూ తల్లి దండ్రులూ, మర్యాలు, స్నేహితుల్ని గురించి అడిగిన ప్రశ్నకు సోమేశ్వరుడు స్పష్టంగా చెప్పలేకపోయాడు. "ఏడిఊరు బస్సు సర్వీసులో ఉంటాడు అంటే బెజవాడ, ఏలూరు అని కొంత సేపు, బెజవాడ, బందరని కొంత సేపు చెప్పాడు మరి మీ అక్క భవానీ వచ్చిందా అంటే అలేలేదు అక్కడే కాపురంచేసుకుంటుంది అన్నాడు. అందరూ ఒకళ్ళ మొకాలు ఒకళ్ళు చూచుకున్నారు. ఏ పేటలో ఉంటుందిఅంటే కొత్తపేట అన్నాడు. ఆ ఇల్లును మాత్రం వాడు బాగా వర్ణించి చెప్పాడు. కారు డ్రైవరన్నా, నల్లని వాడన్నా కొంత మంది మూతి విరుచుకున్నారుగాని, కులస్థుడని చెప్పడంతో అందరికీ కొంత ఓదార్పు కలిగింది అతని పేరూ ఇంటి పేరూ అడిగారు ఇంటిపేరు వాడికి సరిగా తెలిసినట్టు లేదు. వాడు చెప్పిన ఇంటిపేరునుబట్టి చూస్తే ఆ ఇంటి

(మిగతా రేవ పేజీలో)

కథానిక

పిట్టపోరు

వైయిటింగ్‌రూములో నిశ్శబ్దం రాజ్యం చేస్తున్నది ఒక మూల ఆనందరావు, మరో మూల కృష్ణస్వామి కుర్చీల్లో కూర్చుని తమ పనుల్లో మునిగిపోయారు

కాళ్లు రెండు గోడకు తన్ని పెట్టి 'పా' పొయిట్రీ చదువుకుంటూ అవ్యక్తానందాన్ని పొందుతున్నాడు ఆనందరావు తలవంచుకుని ఏవో "ప్రాబ్లమ్స్" తో కుస్తీ పడుతూ, తన మీద తనే చిరాకు పడ్తున్నాడు కృష్ణస్వామి

"రాత్రిళ్ళు కూడా ఉంటారా"

"ఆ! చాలా ప్రొద్దు పోయిందాకా ఉంటారు

"త్రాగుతారా"

"ఇటివలే అదీ మొదలైంది "

"పెద్ద రైతులుకూడా వస్తున్నారా"

"ఈ నాటకం మొదలెట్టిన తరువాత అందరూ వస్తున్నారు "

"అక్కడ వాళ్ళేం చేస్తుంటారు"

"చీట్లపేక ఆడతాడు చదరంగం ఆడతారు, గొర్రె పొట్టేళ్ళు పడతారు పద్యాలు పాడతారు ముందు ముందు కుస్తీలు కూడా పడతారట. అన్నీపాపాలకు అది ఆటపట్టయింది అనుకో అన్నయ్యా" అన్నది చివరకు

భగీరథమూర్తి ఊఁ అటూ తలఊపాడు మురారి. సుభద్రమ్మకేతాను ఇవ్వడం తనకు కూడా మొగుడైనట్టు కనిపిస్తున్నాడు. ఆయనకు ఎవరేమి చెప్పగలరు. అసలతడు ఏమి చెయబోతున్నాడనీ ఇది చేయవద్దని చెబుతారు? లోగడ సుభద్రమ్మతో అన్నాడు మురారిని గురించి, "అలాంటిభర్తతో వ్యవహరించడానికి మాకు, సరదాగానే ఉంటుంది గాని నేను మాత్రం చాలా బాధపడ్డాను అమ్మాయీ" అని నీకుఇప్పుడు మురారి తనకుమాత్రం సరదా ఎలా అయినాడు మురారి. భగీరథమూర్తి వెలిగించివదిలి పెట్టిన తోటాలాగా ఉన్నాడు. ఇదంతా ఎముడుదిదానికి? ప్రక్కవాళ్ళ ఇంటి మీదపడవచ్చు తన చొక్కా జేబులోనే దూరవచ్చు దైవం ఈ చోటాను మేదినీపురంలో కాళ్ళి విసరి వేసింది

నెలరోజులు చెల్లుగా మురారి, ఈవేళ మేదినీపురం స్టేషనులో దిగాడు. అతని ప్రక్క సోమేశ్వరుడున్నాడు. భవానీ లేదు. రైలుకట్టదాటి సులోబీ దగ్గర ఊరిమలువు దిరిగి పోతరాజుదొడ్డి మొగదలవరకు వచ్చి సోమేశ్వరుణ్ణి అక్కడ వదలిపెట్టి తాను సరాసరి అవతలొడ్డుకు ఇంటికి పొయ్యాడు. సోమేశ్వరుడు కొత్తదుస్తులతో ఉన్నాడు. కాళ్ళకు బూట్లు. మేజోళ్ళూఉన్నై. మెడమీద మఫ్లరు ఉంది. సెంటువాసన గుబాళించుతుంది బెజవాడ నుండి నెలరోజులకే సోమేశ్వరుడు కొంచెం మారివచ్చాడు వాణ్ణి అందరూ ఎగాదిగా చూచుతూపాడు "అమ్మ వీడి అమ్మ వీడి" అంటూ వటగదీ, దొడ్డి తిరిగిచూచాడు. 'ఉందిలేరా ఎప్పుడొచ్చావు మీ అక్కయ్య వీడి' అన్నది సూర్యకాంతమ్మ "పిన్నీ మాఅక్కయ్యకు నాన్న పెళ్ళిచేసాడే" అన్నాడు సోమేశ్వరుడు. నందనం మేడ మీదకు వరుగెత్తుకుంటూపోయి" "పెద్దీ! పెద్దనాన్న భవానీ అక్కయ్యకు పెళ్ళిచేసి వచ్చాడంటే" అన్నది సుభద్రమ్మ అప్పుడు భగీరథమూర్తితో ఇంకా మాట్లాడుతూనే ఉంది ఈమాట విగానే సుభద్రమ్మ మొదట నిర్ఘాంతపోయింది.తరువాత నెమ్మదిగా వేదాలు ఎత్తి అన్నది. "అనుకున్నంత పనిచేశాడు చూశావా అన్నయ్యా, పెళ్ళి ఎంతసులభంగా చేసివేశాడో" భగీరథమూర్తికి నవ్వువచ్చింది, ఆశ్చర్యమూ కలిగింది.

సుభద్రమ్మ మళ్ళీ అన్నది "చిన్న పిల్లలుకూడా బొమ్మలకు పెళ్ళిళ్ళు ఆలోచించేస్తారు. ఆయనకు అదే మిఖర్మమో బొమ్మలకు మనుషులకూ మధ్యనున్న తేడాకూడ తెలియకుండా పోయింది" భగీరథమూర్తి అన్నాడు

"అమ్మాయీ! ఇటువంటి మనుషులు ఈదేశంలోనే ఉన్నారు. ప్రపంచంలో తుంగమొద్దులు విసిరివేస్తే అదిఎక్కడికో కొట్టుకుంటూ పోతుంది. మీ ఆయన మనుషుల్ని కూడా తుంగమొద్దుల్లాగా విసరివేయగలడు".

సుభద్రమ్మకు ఇప్పుడు ఈమాటలన్నీ వినే ఓపికలేదు. సోమేశ్వరుణ్ణి ముందు చూడాలి. "వస్తాను అన్నయ్యా!!" అని క్రిందకు దిగింది

సోమేశ్వరుణ్ణి అక్కడ జనం ఎప్పుడో చుట్టుముట్టారు. వాడికి సమాధానాలు చెప్పలేక ఏడుపువస్తూఉంది. బెజవాడ కనకదుర్గగుళ్లో భవానీపెళ్ళి జరిగిందనీ, పెళ్ళికొడుకు కారు డ్రైవరనీ. నల్లగా ఉంటాడనీ. కులస్థుడేనని మొదలైన అంశాలు సోమేశ్వరుడివల్ల స్పష్టంగా తెలిసినై.. కాని ఆస్తి వివరాలూ కుటుంబం మంచి చెడులూ తల్లి దండ్రులూ, మర్యాలు, స్నేహితుల్ని గురించి అడిగిన ప్రశ్నకు సోమేశ్వరుడు స్పష్టంగా చెప్పలేకపోయాడు. "ఏడిఊరు బస్సు సర్వీసులో ఉంటాడు అంటే బెజవాడ, ఏలూరు అని కొంత సేపు, బెజవాడ, బందరని కొంత సేపు చెప్పాడు మరి మీ అక్క భవానీ వచ్చిందా అంటే అలేలేదు అక్కడే కాపురంచేసుకుంటుంది అన్నాడు. అందరూ ఒకళ్ళ మొకాలు ఒకళ్ళు చూచుకున్నారు. ఏ పేటలో ఉంటుందిఅంటే కొత్తపేట అన్నాడు. ఆ ఇల్లును మాత్రం వాడు బాగా వర్ణించి చెప్పాడు. కారు డ్రైవరన్నా, నల్లని వాడన్నా కొంత మంది మూతి విరుచుకున్నారుగాని

ఈవారం గ్రహబలం

22-12-1963 మొదలు 28-12-1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు, ధనుస్సులో రవి, బుధ, కుజ, కేతువులు, మకరంలో శని, శుక్రులు, మీనంలో గురువు కుంభ మీన, మేష, వృషభాలలో చంద్రుడు

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

మీకు కష్టనష్టాలు వాటులాయి ఉద్వేగం, తొందరపాటుతనం కార్యములు పట్ల జాగ్రత్తగా ముందువెనుకలు ఆలోచిస్తారు మీరు శత్రువులుగా భావించిన వారు మిత్రులవుతారు. దైవచింతన, పెద్దలయందు గౌరవం పెరుగుతుంది. ఆదాయం అభివృద్ధికి చేసే ప్రయత్నాలు కలసివస్తాయి. చందాలు, దానధర్మాలు చేస్తారు. వ్యవహార రంగాలలో చిక్కులు తొలగి ముందుదోవ సుముఖంగా కనిపిస్తుంది, స్పెక్యులేషన్ వంటి తొందరపాటు ఆశలకు పోయేసమయంకాదు. కాంట్రాక్టు ఒప్పందాలు పూర్తిచేస్తారు. పాడిపంటలు తృప్తిగా కన్పించును, విద్యావ్యాసంగాలలోను, సినిమా, నాటకరంగాలలోను ప్రయత్నజయంకల్గుతుంది. దూర ప్రయాణ ఆలోచనలు చేస్తారు సంతానాన్ని గురించిన ఆందోళన కల్గుతుంది. వృత్తి వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఫలితం పొందుతారు. ఉద్యోగంలో ప్రశాంతత ఉంటుంది 26,27లలో వ. తోషవార్తలందు తాలిమ.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2)

మనం తీరుతాయి ఉండదు, సాధించే పని ఉండదు. ఏదో తమ తాలోచనలతో వృథా ప్రయాణాలు చేస్తారు. ఆదాయం కొన్నిరోజులకంత తృప్తిగా ఉండదు దండుగ ఖర్చులు చేస్తారు కుటుంబ అవసరాలకు సర్దుబాటు చేయలేక పోతారు. మీ అశ్రద్ధవల్ల మీ యందు అభిమానం గల అప్పుడు మీరు పోయే తప్పు మార్గాలను హెచ్చరించడంవల్ల చిక్కులు రాకుండా తప్పించుకుంటారు. బంధువులను పట్టి మోసపోకుండా జాగ్రత్త పడండి. విదాదాలు, గవర్నమెంటుతో సంబంధించిన పనులుతాయిదా వేయుచుకోండి, సంఘ కార్యాలకు, విద్యా కృషికి అంతరాయములు వచ్చే సూచనలున్నవి. పిల్లలవల్ల విసుగుదల చెందుతారు. కుటుంబ తగాయిదాలు పెరుగకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపారాలలో ఇతరుల మీద ఆధారపడడం మంచిదికాదు. అధికారుల వల్ల చిక్కులు రాకుండా చూచుకోండి.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఈ వారంలో ముఖ్యమైన కార్యాలు పూర్తి అవుతాయి. బయట నుండి రావలసిన డబ్బు చేతికందుతుంది, పెట్టుబడులకు, బంధు మిత్రులకు సహాయ పడటకు విరివిగా డబ్బు ఖర్చు అవుతుంది. వ్యవహారాలలో రాజీ ప్రయత్నాలకు కొందరు అడ్డు పుల్లలు వేస్తారు. కాని వారి ప్రయత్నాలు విఫల మవుతాయి. గొప్పవారి పరిచయం సహాయం లభిస్తుంది వస్తువాహనాలు సంపాదిస్తారు కార్యాలయంలో పదోన్నతి లభిస్తుంది. కార్యాలయంలో అధికారులతో కలిగిన అపార్థాలు తొలగిపోయి, మీకు కావలసిన సలహాలు పొందుతారు పని వృద్ధి కల్గుతుంది. పాడి పంటలు లాభదాయకంగా ఉండును ఆరోగ్యాలు బాగుంటాయి. గురువులవంటి పెద్దల సాంగత్యం లభిస్తుంది. 26, 27 లలో సంతోష వార్తలందుతాయి. గొప్ప పనులు పూర్తి చేస్తారు. ఆస్తికి సంబంధించిన లావాదేవీలు అనుమానించుకు. వృత్తి వ్యాపారాలు మీ అంచనా ప్రకారం సాగిపోతాయి.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1)

మీ ఆలోచనల ప్రకారం పనులు పూర్తి అవుతాయి. మీ పురోభివృద్ధిని గురించి కొన్ని మార్పులు తేవాలని ప్రయత్నం చేస్తారు. మీ జీవిత లో మొదట సహాయం చేసిన వ్యక్తి ఇప్పుడు తిరిగి సహాయ పడడానికి ముందుకు వస్తాడు. విద్యావ్యాసంగాలలో మీ ప్రయత్నాలు కలసి వచ్చును బంధు మిత్రుల బలం పెరుగుతుంది ముందు రాబోయే ఆదాయానికి సరిపోయేటట్టు ఖర్చులు సిద్ధంగాఉంచుతారు. కుటుంబంలో ఒకరిద్దరు తప్పులు ఎంచుతారు ఆరోగ్యాలు బాగుంటాయి ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది గురువులవంటి పెద్దలను కలుసుకుంటారు స్థిరాస్తి లావాదేవీలు, పాడి పంటలు తృప్తిగా ఉంటాయి కార్యాలయ వర్గ బంధువులనుండి ఆందోళన కల్గిం చే వార్తలు వింటారు. ప్రయాణాలు సాగవు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ముందుకు సాగిపోతాయి ఉద్యోగంలో ఉపకారాలు చేస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2)

గ్రహబలం అంతగాగుగా లేదు. అన్నిసంగులూ ఉంటాయి మీకృషికి లోపం లేదు కాని మీపనులు అనుకున్నంత సులభంగా జరగవు అనవసరపు చిక్కులలో ఇరుకించడానికి ఒకరిద్దరు ప్రయత్నం చేస్తారు ఈ రహస్యం ఒక ఆప్తుని వల్ల తెలిసి జాగ్రత్త పడతారు. బంధువుల మాటలునమ్మి మోసపోకండి. నూతన వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోకండి స్థిరాస్తికి సంబంధించిన తగాయిదాలు పెరుగుతాయి కాంట్రాక్టు పనులు పక్రమంగా సాగవు పాడిపంటలు సామాన్యంగా ఉండును కోర్టు కచ్చేరి వ్యవహారాలలో తొందరపడకండి సంఘ రాజకీయాలకు దూరంగా ఉండండి. శుభకార్యములను గురించిన ఆలోచనలకు ఆటంకాలు వచ్చును కుటుంబికి శాంతి జరాలు చేయించుకోంటే కొంత మేలు కలుగుతుంది. వృత్తివ్యాపారాలలో ఉన్నవారితో తృప్తిపడడం మంచిది. ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలంకాదు

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిష పూర్వాభాద్ర 1, 2, 3)

మీ కార్యాలు అనుకున్నట్లు సాగిపోతాయి. మిత్రులతో నూతన ప్రయత్నాలను గురించిన సంప్రదింపులు జరుపుతారు ఇతరులకు సహాయం చేయడంలో ఒక నియమం పాటించండి. శక్తి మించిన పనులు ఒప్పుకొని వాటినిగురించి శ్రమపడడం మంచిదికాదు కుటుంబంలో పెద్దల సలహాలకు విలువనివ్వడంవల్ల వారితో సంతోషం కలుగడంతోపాటు మీకు ధైర్యం కలుగుతుంది యంత్రములు బాహాటమువల్ల లాభపడతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది డబ్బు చేతికిందా అడుతుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. పాడిపంటలు అభివృద్ధిగా ఉంటాయి కొందరు దూరప్రయాణాలు చేయవలసి ఉంటుంది విద్యార్థులకు ఉత్సాహముంటుంది. కుటుంబంలో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా ఉంటుంది. అవ్యవహారములకు సంబంధించిన వ్యాపారం లాభిస్తుంది. ఉద్యోగ సమస్యలు తీరిపోతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి)

ఆర్థిక ఇబ్బందులు కనిపించవు ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. మీ ఉత్సాహాన్ని, ఆటంకపరిచేవారు కొందరు తయారవుతారు. కాని మీ పనులకు ఇబ్బంది కలుగదు. మీరు ఎదురుచూస్తున్న జాబులు, వార్తలు అందుతాయి. శుభకార్యాల నిర్ణయాలకు ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. డబ్బు లావాదేవీలు ఎవరికోసం పెట్టుకోకండి. అప్పులు ఇస్తే మీరు అనుకున్న ప్రకారం ఇచ్చిన డబ్బు చేతికందదు బంధువులతో వాదనలు పెంచుకోకండి. కుటుంబంలో ఇబ్బందులుండవు. భూగృహ పనులు అభివృద్ధి చేయడానికి కాలం అనుకూలంగా ఉంది. వాహన సుఖం పొందుతారు. పిల్లలవల్ల ఆనందం కల్గుతుంది. పాడిపంటలు లాభదాయకంగా ఉండును. గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పనులకు అధికారులు సహాయపడతారు. వృత్తి వ్యాపారాలలో లాభ సూచనలున్నవి. ఉద్యోగ ప్రయత్నాలు జయప్రదంగా సాగుతాయి

మీ ప్రశ్నకు జవాబులు

కో. రా రా (పెదకాకాని) పిల్లవాని నక్షత్రం ఆరుద్ర ప్రథమ పాదం. జన్మనామం కుమార్. ఈ జాతకుని వల్ల కుటుంబమునకు ఉద్విష్టము కల్గును.

ఆర్. గో. రా (మల్లాపూర్ బజార్) ద్వితీయ శ్రేణిలో ప్యాసవుతారు. మీ 28వయసులో ప్రమోషన్ లభిస్తుంది. ఆరు మాసములలో వివాహం.

లా. గు. రె (హిమాయతీనగర్) 1965లో చదువు పూర్తిఅవుతుంది. పూర్తిజీవం రాదు.

మ. అ. ఇంజినీర్ (చిలకలగుడ) మీరు ప్రారంభించే వ్యాపారం దినదినవాభివృద్ధిగా లాభిస్తుంది.

బి. ఆ. వెం. స్వా (హైదరాబాద్) ఆయుర్దాయం 69సంవత్సరాలు, 29వయసు నుంచి మంచిరోజులు.

కొ. గో (కోటెకల్లు) ప్రస్తుతం గెలుపు తృప్తిగా ఉండకపోయినా 1965లో ధనలాభం పొందుతారు.

శ్రీ. క (నిజామాబాద్) 1964లో పురుష సంతానం ప్రాప్తించును.

చి. ట (దోమలగుడ) ఉగాది నాటికి వివాహం. జీవితం ప్రశాంతంగా గడిచిపోతుంది.

అ. వెం. చ. రా (సైఫాబాద్) మేనరికముకు ఆటంకాలు కనుపించుచున్నవి

కె. వి. ల (నివన్నగూడెం) వచ్చేదనరాబడి పురిటిరోజులు.

యస్. వి. దే (ముసాపేట) 1965 నుంచి మంచి రోజులు ప్రారంభమగును. ఆర్థిక వృద్ధి కల్గును.

ప్ర. రె (కోహిర్) మీ ప్రయత్నాలు రెండు మాసములలో నెరవేరుతాయి తరువాత అన్ని విధాలా బాగుంటుంది.

మి. రా. గో. రా (హనుమాన్ పెట్టి) ప్యాసవుతారు. ఇంగ్లీషు పేపర్లలో కాపీకొరకు రాసి చూచుకోవలెను. 27నుంచి ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి.

కె. సుం. రా (రామదుగు) వ్యవసాయము వ్యాపారము లాభిస్తుంది.

పు. వీ. వెం. వ. మూ (విజయవాడ) మీకు పెళ్ళాలజీ ఇంజనీరింగు చదువు పూర్తిఅవుతుంది.

వి. జి. రె (మానవపాడు) 35 వయసులో రాజీపడతారు. కొందరపడి వ్యవహారము పాడుచేయకండి.

కె. ల. గు (ఇపామియా బజారు) 1664 నుంచి మంచి రోజులు ప్రారంభమవుతాయి.

పి. పు. వ (మలకపేట) మీ కుమారుడు ఇంజనీరు గు ప్యాసవుతాడు.

గో. అ. (కుప్పనగిరి) మీరు శ్రద్ధ వహిస్తే విద్యవస్తుంది.

గోపాల్ (మహబూబ్ నగర్) 1965లో వివాహము.

కె. జ. మో. రా (కొత్తపల్లి) మీకు వైద్య విద్యలో సీటు దొరుకుటకు శ్రమ కల్గును.

పో. సు. శ (పల్లకుంట) చదువుకు ఆటంకాలు కన్పించును. 21లో ఉద్యోగం, అప్పటినుంచి కుటుంబ పరిస్థితులు చక్కబడును.

రా. గ. రాం (పాపన్నపేట) మీరు ఇంజనీరింగు చదవగలరు.

ఎస్. పా. బా (పులుకూరాబాద్) మీకుఇంకా కొద్దికాలం ఆగాగా ఫిబ్రవరి వరకు ఓర్చుకోండి. తరువాత మీకు దైవబలంతో కుటుంబజీవితానికి ప్రశాంతత కల్గుతుంది. శ్రీమల్లికార్జున్ స్వామిని ప్రార్థన చేయండి. అన్ని చిక్కులు తొలగిపోతాయి.

శ్రీ. బక్ రావు (శ్వాతన్ పల్లి) మీకు ఏప్రిలు నాటికి పూర్తి ఆరోగ్యము అభిస్తుంది. చదువు పూర్తిచేస్తారు. ఇంగ్లీషు తేది 1-9-1937 ఉపాధ్యాయ వృత్తి అనుకూలిస్తుంది.

సి. స్వామి (హైదరాబాద్) రెండు మాసములలో ఉద్యోగం దొరుకుతుంది. చిన్నపాప నక్షత్రం భరణి మొదటిపాదం. శ్రీలావణి జన్మనామ యీమెవల్ల తల్లితండ్రులకు కలిసి వస్తుంది. శ్రీహరి అదృష్టవంతుడగుతాడు. పునర్వసు సాల్గవ పాదంలో జననం.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టిన స్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేదీ ....
విలాసము ....

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం ప్రస్తుత ప్రయోజనాలు పరిమితంగా వున్నప్పటికీ, ఆ ప్రయోజనాలను పారిశ్రామిక, వాణిజ్య వ్యవసాయ, తదితర రంగాలకు విస్తరింపచేయడానికి ఆ పట్టుములో అవకాశము కల్పించడినందున, అవకాశం పారిశ్రామిక కార్మికులసాంఘిక రక్షణకు చిహ్నమవడములో అతిశయోక్తి ఎంతమాత్రములేదు ఇరవైమంది, అంతకుమించిన కార్మికులు గలిగి విద్యుచ్ఛక్తితోపనిచేయించ్చే కర్మాగారములకుమాత్రం ప్రస్తుతం ఈ పథకం వర్తింపచేయడం జరుగుతున్నది

8లక్షలమందికి ప్రయోజనాలు

వైద్య సదుపాయాలతోపాటు తగిన పర్యాప్తులుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశముపున్న కేంద్రాలకు ఈ పథకం తడవతడవకూ విస్తరింపచేయడం జరుగుతున్నది గుజరాత్ మినహాగా అన్ని రాష్ట్రాలలోనూ ఈ పథకం అమలులోవున్నది. ఆరేళ్ళ 28 లక్షలమంది కార్మికులకు వగదు ప్రయోజనాలూ, వారి కుటుంబాలతో కలుపుకుని మొత్తం 88 లక్షలమందికి వైద్య సౌకర్యాలూ కల్పించారు.

ఐదు ప్రయోజనాలు

ఈ పథకం ఫలితముగా కార్మికులకు ఐదు లాభాలు కలుగుతున్నాయి అస్వస్థత, అంగవైకల్యం, ప్రసూతి మరణాలు సంభవించినపుడు వగధు యిస్తున్నారు. ఐదవది వైద్య సహాయం.

ఈ పథకంక్రింద భీమాచేసిన కార్మికులకు నగదు ప్రయోజనాల పంపిణీకి ఉద్యోగుల ప్రభుత్వ భీమాసంస్థ ఏర్పాట్లు చేస్తుంది. ఆయాసందర్భాలనుబట్టి నగదు ప్రయోజనాల మొత్తం, గడువూ వేర్వేరుగా వుంటాయి వైద్య సౌకర్యాల విషయములో ఢిల్లీ యూనియను ప్రాంతము మినహాగా మిగతా అన్ని రాష్ట్రాలు ఉయా రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహిస్తున్నాయి.

అంతిమ లక్ష్యాలు

భీమాచారుడు అస్వస్థత చికిత్సతోసహా పూర్తి వైద్య సహాయానికి అర్హుడు కార్మికుల కుటుంబాల విషయంలో అయా రాష్ట్ర ప్రభుత్వాల స్థోమత మేరకుచేసే ఏర్పాట్లపై ఆధారపడివుంది. భీమాదార్లకుటుంబాలకుకూడ పూర్తి వైద్యసౌకర్యాలు కల్పించడమే భీమా సంస్థయొక్క, రాష్ట్రప్రభుత్వాల యొక్క అంతిమ లక్ష్యమైనందున, ఆ పథకము క్రింద నిర్మించే ఆస్పత్రుల సంఖ్య పైదృష్టులకు తగినంతమందిని నియమించడముపైన ఆ లక్ష్యసాధన ఆధారపడివున్నది కొన్ని రాష్ట్రాలలో, ఆపథకం కాలాకు ఆస్పత్రులద్వారా గానిప్రయివేటు భీమా కంపెనీలు కాలాకు వైద్యుల చికిత్సా కేంద్రాలతో గాని భీమాదార్లకు వైద్యసహాయము అభిస్తున్నది మరికొన్నిరాష్ట్రాలలో జయపై వైద్యసహాయం లభిస్తున్నది ఆస్పత్రిలో చేరకుండా బయట పొందదగిన వైద్య సౌకర్యాలన్నీ ఆ విధంగా సమకూరుస్తున్నారు

పై లక్ష్యాన్ని పూర్తిగా సాధించడానికిగాను భీమాకార్పొరేషను, కార్మికులకు ఆస్పత్రులను, చికిత్సా కేంద్రాలనూ అనిబంధ్యంగా నిర్మిస్తున్నాయి.

1952 ఫిబ్రవరిలో కాన్పూరు, ఢిల్లీలలో ఈ పథకము ఒకేసారి అమలుపరిచి

వి. యస్. రాజన్

ఐ. సి. యస్.

[ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం కార్పొరేషన్ డైరెక్టర్ -జనరల్]

నప్పటినుంచి 1960 మార్చివరకూ పాటి నిర్మాణానికి భీమా కార్పొరేషను రూ. 148 లక్షలను మాత్రం మంజూరు చేసింది 1960 61కి రూ. 198 లక్షలూ 1961-62కు రూ 504 లక్షలు, 1962-63కు రూ 880 లక్షలూ మంజూరు చేసింది. 1963 ఏప్రిల్ తర్వాత 469 లక్షల రూపాయలూ మంజూరు చేసింది

భీమాదార్లకు ప్రత్యేకంగా నిర్మించబడిన తొలి ఆస్పత్రి బెంగుళూరులో 1961 డిసెంబరులో నెలకొల్పబడింది 1962 జనవరిలో కాన్పూరులోనూ 1963 జనవరిలో బొంబాయిలోనూ, 1963 జనవరిలో మాంఛీరీలోనూ నెలకొల్పడము జరిగింది బొంబాయిలోని మహాత్మాగాంధీ స్మారక ఆస్పత్రి ఈ పథకము క్రింద నిర్మించబడ్డింది, అన్నిటికంటే పెద్దది. అందులో 600 పడకలున్నాయి. భీమా కార్పొరేషను యిందుకు రూ100 లక్షలు వెచ్చించింది.

పడకల సంఖ్య

మద్రాసు, బెంగుళూరు, కాన్పూరులలోని ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం ఆసుపత్రులలో పడకల సంఖ్యలను వరుసగా 175నుంచి 368కి, 170 నుంచి 300కి, 112 నుంచి 212కి పెచ్చిస్తున్నారు.

ఆసుపత్రులు

ఈ పథకంక్రింద ఆంధ్రప్రదేశ్, బీహారు, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో చాలా ఆసుపత్రులు నిర్మాణంలో వున్నాయి

కేరళ, పంజాబు, మద్రాసు, మైసూరు బీహారు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో మరికొన్ని ఆసుపత్రులనూ, అనుబంధ చికిత్సాశాలలనూ ఏర్పాటుచేయడానికి ఇటీవల ఆమోదం లభించింది.

ఢిల్లీలో 400 మంచాలుగల ఒక జనరల్ ఆసుపత్రిని, 200 మంచాలు గల క్షయ ఆసుపత్రిని నిర్మించ తలపెట్టబడినది. ఇందుకోసము భూమి స్వాధీనము చేసుకోబడింది.

ఈపథకముక్రింద ఆసుపత్రులు ఇంకా నిర్మించబడిన ప్రదేశాలలో యితర ఆసుపత్రులలోనే యీ పథకం పథ్యులకు చికిత్సా సౌకర్యాలు కల్పించడానికి 2,474 మంచాలు ప్రత్యేకించబడ్డాయి. ఆసుపత్రులలో శేషవసరం లేదని రోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఆసుపత్రులలోనే మందులిచ్చే సౌకర్యము కల్పించింది.

త్వరగా నయంకాని రోగాల చికిత్సకు ప్రత్యేక వైద్య నిపుణుల సలహా సహాయము పొందేందుకుకూడా వివిధరాష్ట్రాలలో ఏర్పాట్లు గావించబడ్డాయి.

నగదు లాభాలు

దాదాపు 300 స్థానిక కార్యాలయాలూ, కార్యాలయాల ద్వారాసాగే నగదు లాభాల పంపిణీని వర్యవేక్షించేందుకు ప్రతి రాష్ట్రంలోనూ యీ సంస్థ ఒక ప్రాంతీయ కార్యాలయాన్నే ఏర్పాటు చేసింది.

1962-63లో యీ పథకము క్రింద భీమాఅయిన కార్మికులకు నగదు లాభాలుగా యీసంస్థ దాదాపు రూ. 531 లక్షలు పంపిణీ చేసింది.

వైద్యచికిత్సా సౌకర్యము కుటుంబాలకుకూడా వర్తింపచేయబడిన ప్రాంతాలలో యిందుకు రాష్ట్ర ప్రభుత్వాల కయ్యే మొత్తం ఖర్చులో యీ సంస్థ దాదాపు ఎనిమింట ఏడువంతుల భాగాన్ని భరిస్తోంది భీమా చేసుకున్న కార్మికులకు మాత్రమే యీచికిత్సా సౌకర్యాన్నున్న కొద్దిప్రాంతాలలో వారి వైద్య చికిత్సకయ్యేఖర్చులో నాలుగింటమూడు వంతు భాగాన్ని యీసంస్థ భరిస్తోంది.

రోదసి నౌకలకు విద్యుచ్ఛక్తి

(8వ పేజీ తరువాయి)

మధ్యనున్న ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం విద్యుచ్ఛక్తినిఉత్పన్నంచేస్తుంది రేడియో ఐసోటోపుల వల్ల పనిచేసేవిద్యుదుత్పత్తి యంత్రం చాలాకాలం పనిచేస్తుంది. అలాంటి యంత్రాన్ని ఆమర్చి వ స్పూత్నిక్ అయిదేళ్లుపనిచేస్తుందని భావిస్తున్నారు

రక్షణ చర్యలు

స్పూత్నిక్‌లో అలాంటి యంత్రాన్ని అమర్చడానికిఇంకా చాలా కాలం పట్టవచ్చు. మనుష్యులతో పడపలడే స్పూత్నిక్‌లో దాన్ని అమర్చవలసి వస్తే కొన్ని అదనపు రక్షణచర్యలు తీసుకోవలసి వుంటుంది

భూమి దాని ఉపరితలాగపు వాతావరణం రేడియో ధార్మికశక్తివల్ల కలుషితం కాకుండా వుండేటందుకు, ఎంతో ఎత్తుకుపోయిన తరువాత గాని ఆ యంత్రం పనిచేయడం అరంభించకూడదు మనిషి లేకుండా వెళ్ళే స్పూత్నిక్‌లో ఆ రేడియో ధార్మికశక్తివల్ల దాన్నిపడిపోకుండా పోవచ్చు అందుచేత స్పూత్నిక్‌కు రక్షణ యిచ్చే ఏర్పాట్లు చేయాలి

స్పూత్నిక్‌లు శాశ్వతంగా వుండవు. అవి తిరిగి భూమిమీదికి రప్పించవలసేటప్పుడు పూర్తిగాకాని, కొంతభాగంగాని తగులబడి పోవచ్చు అప్పుడియంత్రం పూర్తిగా తగులబడకపోతే అది చాలా ప్రమాదం. అది ఏ సముద్రంలోనో పడితే ఫర్వాలేదు కాని ఏ పట్టణం మీదనో పడితే ఎంతో అపాయకరం. అందుచేత స్పూత్నిక్ భూమిమీదికి దిగేటప్పుడియంత్రం పూర్తిగా తగులబడి పోయేటట్లు చూడాలి. అదేగాక స్పూత్నిక్ పైకి వంపేటప్పుడు ఏదైనా ప్రమాదంజరిగితే ఈ యంత్రం తగులబడి పోకుండాచూడాలి

పైవి కాకపోవేగాక మరో సమస్య కూడా వుంది అలాంటి రోదసి నౌక ఏ చంద్రునిలోనో దిగవలసివస్తే ఈ రేడియో ధార్మికశక్తివల్ల ఆ తరువాత చంద్రునిలోకి పోయి పరిశోధనలు చేసే వారికి ప్రమాదం ఇంకోవస్తువు ఏమిటంటే అక్కడి జీవావరణం కలుషితమైపోతే చంద్రుని నిర్మాణం గురించి లక్షణాలను గురించీ, శాస్త్రజ్ఞులు వచ్చే నిర్ణయాలు తప్పుడు నిర్ణయాలు కావచ్చు.

ఈ లోపాలన్నిటిని పరిశీలిస్తే. రోదసి విద్యుదుత్పత్తి యంత్రం అమర్చబడిన రోదసి నౌకా నిర్మాణం త్వరలోనే జరుగుతుందని ఆశిద్దాం.

వంతుల భాగాన్ని యీసంస్థ భరిస్తోంది

1962-63లో యీ సంస్థ యిందు నిమిత్తం తన వాటాగా రూ 472 లక్షలువెచ్చించింది రానురాను ఈఖర్చు మరింత పెచ్చుతుంది.

కార్మికుల సంక్షేమం

క్షయ, కుష్టు మానసికరుగ్మత మొదలైన దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే కార్మికులకు 52 వారాలపాటు పూర్తి ఖాయిలా ప్రయోజనము కల్పించాలని యీసంస్థ యిటీవల నిర్ణయించింది వచ్చే జనవరినుంచి యీ నిర్ణయము అమలులోకి వస్తుంది

చెనిటివారు వినగలగడానికి ఉపయోగించే సాధనాలనూ, కళ్ళద్దాలనూ యీ పథకముక్రింద భీమాఅయిన కార్మికులకు పుచితంగా యివ్వాలనికూడా యీసంస్థ యీ వారాంతములో నిర్ణయించింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం నిధి

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకము అమలులో ఉన్న ప్రాంతాలలో ఉద్యోగులు, యజమానులనుంచి వారి జీతాలలో 2-1/2 శాతంచొప్పున వసూలు చేస్తున్న విరాళాల మూలంగా ఈ నిధి ఏర్పాటైంది, ఇతర కేంద్రాలలో ఉద్యోగులు విరాళము ఇవ్వవక్కరలేదు. యజమానులే వారివారి జీతాలనుంచి 3/4 శాతము చొప్పున ప్రత్యేక విరాళంక్రింద చెల్లిస్తారు.

ఈపథకములో పథ్యులై నవారి కుటుంబాలకు వైద్యసౌకర్యము నిమిత్తము ఉద్యోగులు అదనపు విరాళమేమీ చెల్లించనక్కరలేదు.

1963 మార్చి 31వ తేదీవాటికి ఉద్యోగుల ప్రభుత్వభీమా సంస్థకు మచూరు రూ 2,426 లక్షలు మూలధనం సమకూరింది.

1963 మార్చి 31వ తేదీనాటికి దేశములో వివిధ ప్రాంతాలలో యీ సంస్థ తాబూకు భవనాలు. వైద్యాలయాలు పౌషధాలయాల నిర్మాణం నిమిత్తము రూ. 1,221 లక్షలు మంజూరు చెయ్యడము జరిగింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమాసంస్థ అమ్మాయిషీ క్రింద ఆసుపత్రులు పౌషధాలయాలు ఏర్పాటు చెయ్యడానికి గాను వివిధ రాష్ట్రప్రభుత్వాలనుంచి ఈసంస్థకు వెలవెలా ప్రతిపాదనలు అందుతున్నాయి. 1965, ఏప్రిల్ నాటి వీటి నిమిత్తము రూ. 20 కోట్లకు పైచిలుకు మొత్తం మంజూరుకాగలదని ఆశించబడుతోంది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు వైద్యసౌకర్యం కల్పించ బడుతుంది కనుక సంస్థవిధులను ఇలా పెట్టుబడి పెట్టడం సముచితమని భావించబడుతోంది

రాబోయే కొద్ది సంవత్సరాలలో ఈ పథకంక్రింద వైద్యాలయాలు పౌషధాలయాల శాలూకు భవనాల నిర్మాణము వివిధ రాష్ట్రాలలో పూర్తి కాగలదని ఆశించబడుతున్నది.

ఒరిస్సాలో సుపోషకాహార కార్యక్రమం నిర్వహణ

ఒరిస్సాలోని గ్రామ ప్రాంతాలలో సుపోషకాహార కొరతను నివారించడానికి తొలివ్యవస్థీకృతచర్య 1957-58లో తిసుకోడంజరిగింది ప్రారంభ చర్యగా సమాజవికాస బ్లాకులలోని గ్రామపాఠశాలలోనూ మహిళా సమితులలోనూ పాల పరఫరా ప్రారంభించారు. ఇందు నిమిత్తం ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ పాలపొడిని సరఫరా చేస్తున్నది.

గ్రామ స్త్రీలకు పాఠశాలలోచేరే వయస్సురాని పిల్లలకూ పాల సరఫరా పథకం విస్తరింపచేయాలని 1958-59లో నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాఠశాలలో చేరే వయస్సురాని పిల్లలకూ పాల సరఫరా చేయడానికి మహిళాసమితులు ఏర్పాటు చేశారు. ప్రతి బాకులోనూ మహిళా సమితులు వెలలొల్పి పోషణ, ఆరోగ్యం, విద్యలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి సాంఘికవిద్యా కార్యక్రమాలను వారికి సహాయ పడమన్నారు బ్లాకుకు ఇద్దరులేక ముగ్గురేసి గ్రామస్థాయి స్త్రీ కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడవలిసిందిగా కోరారు

ఒక్కొక్క మహిళాసమితికి ఒక్కొక్క ఎకరం కేటాయించి పళ్ళు కాయకూరలు పెన్న మొదలైనవి పండించుచున్నారు అనేక మహిళా సమితులు మొక్కజొన్న, రాగి ముతగకాయలు, పంచదార దెనుకు ఆకుకూరలు, బంగాళదుంపలు పండించి వాటిని గర్భిణీలకూ పాలుబ్రాకే పిల్లలకు పెడుతున్నారు, ఒరిస్సా రాష్ట్రంలోయిప్పుడు 8 000కు పైగామహిళా సమితులున్నాయి. వాటి సభ్యత్వం 1,50 000.

ఈవాడు సుమారు 13 మిలియన్ల పౌనులపాలపొడిపాఠశాలలవిద్యార్థులకు పిల్లలకు పంపిణీచేస్తున్నారు. పాలపొడి పాలు సరి బాడకం రేటు 1 మిలియను పౌనుల నుంచి 5 మిలియను పౌనులకు పెరిగింది 1957-58లో 180 000 మంది బాలలకు సరఫరా చేశారు. ఇప్పుడు 600 000 బాలలకు పాలు సరఫరా చేస్తున్నారు ఈ పథకం సత్ఫలితాలను పాధించినందువే ఈ కార్యక్రమాన్ని విస్తృత పరచడానికి నిర్ణయించారు

ఒరిస్సాప్రభుత్వంప్రపంచశిశుసంక్షేమ సంస్థ, ప్రపంచారోగ్య సంస్థ ప్రపంచ వ్యవసాయ సంస్థల సహకారంతో విస్తృతపోషకాహారపథకాన్ని 1959 లో 32 బ్లాకులలో అమలు పరిచింది. అయితే యిది ప్రయోగాత్మక ప్రాతిపదికపై ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం విజయవంతం కావడంవల్ల రాష్ట్రప్రభుత్వం దీనిని మరో 42 బ్లాకులకు విస్తరించ చేసింది. ఈ పథకనిర్వహణలో అవసరమైన సాంకేతిక సలహా యివ్వడానికి కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో పోషక వ్యవహారాల విభాగం ఏర్పాటుచేశారు. పోషక వ్యవహారాల సలహాదారు, ఇద్దరు వైద్యఉద్యోగులూ ఆ శాఖలో పనిచేస్తున్నారు.

ఈ యేడాది నవంబరు 14వ తేదీన ప్రారంభించిన యీ కొత్త కార్యక్రమం యిప్పుడు 42 బ్లాకులలో అమలులో వుంది. ప్రతి బ్లాకులోనూ 19 గ్రామ యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి అంటే యిప్పుడు 420 యూనిట్లున్నాయన్నమాట. మరో 80 గ్రామ యూనిట్లను త్వరలోనే ఏర్పాటు చేయమన్నారు కోళ్ళ పెంపకం, తోటల పెంపకం కేంద్రంవుంది. కోడిగుడ్లను గర్భిణీ స్త్రీలకూ, బాలలకూ పంపిణీచేస్తున్నారు ఆహారానికి సంబంధించిన ప్రజల మూఢనమ్మకాలను ప్రచారంద్వారా పోగొట్టగలిగారు.

ఈ కార్యక్రమం క్రింద ప్రతి పాఠశాలలోనూ ఒక ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయవలసివుంది. వరిసాలలో ప్రభుత్వ భూములుంటే వాటిని పాఠశాలలకు యిస్తున్నారు. కొన్నిచోట్ల గ్రామస్థులే